

# శ్రీమతే రామానుజాయ నమః




# దాసోహం



## పద్మజ గారికి దాసోహం

## శ్రీరామ


**ము** క్తిని జీవుడు సులభంగా సాధించటానికి శ్రియః పతి, లక్ష్మీ
నారాయణులు ఉపదేశించిన తిరుమంత్రము యొక్క సార -
**ము** ను అర్థాను సారంగా తెలుసుకొని, ఆచరించి

**క్షు** ద్రమైన ఐహిక సుఖాల కంటే

**చెప్ప** లేని నిరతిశయ ఆనందాన్ని ఇచ్చే ఆపరమ పదములోని
పరమ పద నాథుని శ్రీ పాద కైంకర్యాలే ఈ జీవు -
**డి** కి ఉజ్జీవమని, పూర్వాచార్యులు బోధించిన నియమాలను
ఆచరిస్తూ మోక్షము పొందటానికి ముముక్షువు
సేవించవలసిన రహస్య గ్రంథము "ముముక్షుప్పడి"

అవినాశి కదా సోపానాలంటే
అడియేన్ చైతన్య రామానుజ దాసి







శ్రీరామ

అస్మద్ గురుభ్యో నమః

శ్రీమతే రామాను జాయనమః

పద్మజ గారి కి దాసోహం

నమ్మిన దైవం కొంగుబంగారం ఎలా అవుతారో

అమ్మా! అనినా, ఆ అసితేక్షణి కరుణామృతాన్ని ఎలా కురిపిస్తుందో

ఆళ్వార్ల కు స్వామి మీద ఉన్న అభినివేశమును,భక్తినీ

తాయర్ల పురషకారంతో, శరణాగతులను స్వామి క్షమించే సుగుణాలను, తమ

తిరువాక్కులచే, ఆ భగవంతునిపై లౌకికులకు

రుచిపుట్టించి, చింతచెట్టు తొర్రలోనే తమ 32 దివ్య తిరు

నక్షత్రములతో వేంచేసి పాశుర విజ్ఞాపన ద్వారా

క్షణకాలమైనా స్వామిని విడిచి ఉండలేనని, మానసికం గానే పెరుమాళ్ళకు తన మధుర

గాత్రముతో మంగళాశాసనముచేసి, శరణు

వేడిన ఆశ్రితుల కల్పవృక్ష మవుతున్న శ్రీయః పతి వైభవాన్ని

కడు రమణీయంగా వర్ణించి, పరమపదమును

కళ్ళముందునిలిపి, ముముక్షువులని నిత్యవిభూతికి చేర్చే పలు

మార్గాలు ను పాశురాల ద్వారా తెలియ చేసిన శ్రీ మత్ శఠగోపుల వారి

పాద పద్మములకు వందనము.

**నమ్మాళ్వార్ తిరువడిగళే శరణం**

**నమ్మాళ్వార్ తిరు నక్షత్ర శుభాకాంక్షలతో**

అడియేన్

చైతన్య రామానుజదాసి



శ్రీరామ
అస్మద్గురుభ్యోనమః
శ్రీమతే రామానుజాయనమః
గురుః దేవో భవ

గురుదక్షిణగా ఎంతోమందిని ఉజ్జీవింప చేస్తూ

ఆళ్వారులు సాయించిన ప్రబంధ సారామృతమును దోసిలిలో త్రాగిస్తూ, మనలనే

వులితో మలచిన శిల్పాలుగా మారుస్తూ, హృదయమనే

గాజు మీద కల అజ్ఞానపు పొరలను తుడిచేస్తూ

రివ్వున ఎగిరే మనస్సులకు కళ్ళెం వేస్తూ

కిలకిల నవ్వుతూ, నవ్విస్తూ, కిళి సంప్రదాయ విస్తరణే ధ్యేయంగా

న అహం కాదు ....మత్తః సర్వం అహం సర్వం అని మనలోని పరమాత్మను
దర్శింప చేయటానికి ప్రయత్నం చేస్తూ
మనలోని ఆర్తిని పెంచుతూ

మనస్సు నిండా కణ్ణపిరానను నింపి

మాటల మంత్రముగ్ధంలో, మన

అందరికీ భగవద్విషయాన్ని వివరిస్తూ

జగద్గురువు కన్నయ్య కళ్యాణ గుణాలను

లీలలను తెలియచేస్తున్న మా పెద్దజీ

గురువు గారికి నమస్సుమాంజలి

గురు పౌర్ణమి శుభాకాంక్షలతో

అడియేన్
చైతన్య రామానుజదాసి

శ్రీ | వైకుంఠం నుండి

రం | గ రంగ వైభవముగా అలరారుచున్న భూలోక
వైకుంఠమైన శ్రీరంగంలో

గ | గన విహార (విమాన) గోపురంలో

నా | చ్చియార్ తో ఆనందంగా వేంచేసి

థ | రణి లోని ముముక్షువులను పరమపదమునకు
చేర్చే మోక్షకారకుడు "శ్రీరంగనాథుడు"

అడియేన్ చైతన్యరామానుజదాసి

గు | రుస్థానం లో నిలచి, మా మనస్సులలో ఉన్న

రు | గ్మతలను రూపుమాపి

పౌ | ర్ణమి చంద్రుని వలె ప్రకాశిస్తున్న, మా అభిమాన
(శ్రీ) సూక్తి సుధాఝరి, సంపూ
ర్ణ | విజయః, విజయగ. విశ్వ్యాప్తాలలో, ఉదయవర ఆశీస్సులతో
మే కొఱకు
మి | న్నంటిన, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని భాగవతుల,
ఆచార్యుల
శు | భ మంగళా శాసనము, పల్లాండు పల్లాండు అమ్మా


భా | గవతుల మనస్సు గెలిచిన, మా విశద వాక్ విశారద
మాకు లభించిన
కాం | చనము. మేము ఎన్ని తప్పులు చేసినా తల్లిగా


క్ష | మించి, మాకోసం పరితపిస్తూ, అహోరాత్రులు శ్రమిస్తూ
క్రిష్ణయ్య దారిలో నడిపించటానికి, ప
లు | మార్గాలు శోధించి, సాధించి చూపిస్తున్న మా పద్మజమ్మకు
శతకోటి వందనాలు, గురు పౌర్ణమి శుభాకాంక్షలతో

Campus NOTE BOOKS
అడియేన్ రామానుజదాసి
Bommaril
చైతన్య రామానుజదాసి

శ్రీ మతే రామానుజాయ నమః







శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణా రామానుజ చిన్నజీయర్ స్వామి వారి,
పాద పద్మములకు,
శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్కుమారా రామానుజ చిన్నజీయర్ స్వామి వారి
దివ్య తిరువడి తామరలకు అనేక దాసోహాలు తెలియచేస్తూ

పద్మజారామానుజ దాసి గారికి దాసోహాలతో
ప్రకాశరావు, విజయలక్ష్మీ దంపతుల యువరాణి
నందకిషోరానికి మహారాణి
ఆచార్యుల కృపానుగ్రహం పొందిన శ్రీరమణీ
తిరునామం తో ప్రకాశిస్తున్న సౌందర్యమణి
సాహితీ రంగంలో శ్రీవాణి
అమృత వాక్కులు పలికే మధురవాణి
భగవత్ ప్రపన్నులను గోష్ఠిగా కూర్చిన అలివేణి
ప్రబంధ కాలక్షేపాల తో జీవులనుద్ధరిస్తున్న భక్త శిఖామణి
అజ్ఞానులకు దారి చూపుతున్న తలైమణి
అన్నిరంగాలలో తన దైన శైలి చూపుతునంన రారాణి
తన ముద్దు బిడ్డను చూసి ఆనందంతో పరవళ్ళు తొక్కుతున్న
కృష్ణ వేణి
అందరికీ ఆదర్శం మన నారీ శిరోమణి
తన గూర్చి చెప్పటానికి చాలదు అన్న ఏబాణీ.
అరెరే... నేను సరిపోనా అంటున్న మరకత మణి
ఎంత చెప్పినా తనివి తీరని మీ కోసం నేను
చేసిన చిరు ప్రయత్నమే ఈ అక్షర బాణి
అడియేన్ చైతన్య రామానుజా దాసి

# జై శ్రీమన్నారాయణ

శ | చీపతి, రుద్ర ఆయునాదులు సతీసమేతంగా దర్శించిన, శ్రీ

ర | మణీ సమేతుడుని చూసిన ఆళ్వార్లు, గీతాచార్యుడిగా
చరమ శ్లోకంలో చెప్పిన "మాంశుచః" అన్న మాటలలో దుఃఖము
వీడి ఆ అలర్ మేల్ మంగ "పురుషకారం" తో తిరుమలేశుని దివ్యశ్రీ

చరణా | లను గట్టిగా దృఢ సంకల్పంతో పట్టుకొని, అనన్య

గ | తిత్వము, ఆకించన్యత్వములతో ఎంతో ఆర్తిగా ఆళ్వార్ల
మనసుకు ఎంతో ఆనందాన్ని ఇచ్చి

తి | [illegible]నైన ద్వయ మంత్ర సారంగా శౌర్తిని స్మరించి మోక్ష
ప్రాప్తికై తిరువేంగడముడయాన్ శ్రీ పాదాలను
ఆశ్రయించుటమే శరణాగతి

అనేకానేక దాసోహాలతో
అడియేన్ చైతన్య రామానుజదాసి

ఉలగమ్ ఉణ్డ పెరువాయా సారాంశం క్లుప్తంగా

శ్రీరామ

వి షయ వాసనలలో కూడిన సంసార సాగరంలో మునగకుండా
ఆచార్య కృపలో పంచ సంస్కారాలు పొంది, విశ్వం

వి ష్ణుం వషట్కారః అని గ్రహించి, విష్ణుం వందే సర్వలోకైక నాథమ్
అనుస్మరిస్తూ, అహంకార మమకారాల్ని

పో గొట్టుకొని, తిరుమంత్ర సారాన్ని తెలుసుకుని, నిత్య
కాలక్షేపాలలో, భగవత్ భాగవత ఆచార్య కైంకర్యాలు చేస్తూ

త న దగ్గరకు చేరాలనే రుచి, ఆర్తి, ప్రేమ గల ముముక్షువులకు

ము క్తిని ప్రసాదించటానికి ఆ శ్రీమన్నారాయణుని ఒడి జాయమాన
కటాక్షంలో ఈ లీలా విభూతి ఒడ్డు నుండి ఆ నిత్యవిభూతి
ఒడ్డు వరకు చేర్చే నావయే **విష్ణుపోతము**

అనేకానేక దాసోహాలతో
అడియేన్ చైతన్య రామానుజదాసి

శ్రీరామ
అస్మద్ గురుభ్యో నమః
శ్రీమతే రామానుజాయ నమః

ఎం దరినో ఉజ్జీవింప చేసి, నిత్యవిభూతికి చేర్చటానికి
తన మధుర
గ ళం లో తిరునారాయణ అష్టాక్షరీ మంత్రమును ప్రపంచానికి
చాటి చెప్పి
ఆండాళ్ తల్లి తోనే కోయిల్ అణ్ణా అని పిలిపించుకొని, ఢిల్లీ సుల్తాను

రా జావారిని తన ప్రతిభతో మెప్పించి, శెల్వనారాయణుని
తిరిగి పొంది
మా నవజాతి లోని అసమానతలను రూపుమాపటానికి ఎంతో
కృషి చేసిన సమతా మూర్తి, విశిష్టాద్వైతంను విస్తరిస్తూ, స్వామి
అను గ్రహం తో ఉభయ విభూతి నాయకత్వం పొందిన
రాజా ధిరాజు, మనయతిరాజు, జగద్గురువైన భగవద్ రామానుజుల
వారి తిరువడిగళ్కు శరణమ్, ఉడయవర్ తిరువడిగళే శరణమ్

రామానుజా ఎంగళ్ రామానుజా
ఆచార్యులకు తిరునక్షత్ర శుభాకాంక్షలతో

అడియేన్ దాసోస్మి
చైతన్య రామానుజ దాసి

శ్రీరామ
అస్మద్ గురుభ్యోనమః
శ్రీమతే రామానుజాయనమః

దివ్య తిరుమేని సౌందర్యాన్ని ఉరివెళ్ళిప్పాడుగా పొందిన ఆళ్వార్లు, స్వామి కౌగిలి
పొందలేక అతృప్తితో, విశ్లేషదుఃఖంతో నేత్రములపై ఈడు పడిన నాయిక
తిరునేత్ర సౌందర్యాన్ని అనుభవించేలోపు

దివ్య ప్రకాశవంతమైన నాసిక అందం దృష్టిని మరల్చకుండా చేస్తే, తన

పాపమంతా పోగై అడ్డుగా నిలచి, ఆ స్వామిని చేరి తిరు అధరపు సౌందర్యాన్ని
పొందలేని స్థితికి దుఃఖిస్తూ, తన ప్రాణాలను

లాగలూనితే అన్నట్టు తనపై ఎక్కుపెట్టిన మన్మథ ధనస్సా లేక కన్నయ్యా
కనుబొమ్మలా! అని ఆలోచింపచేసిన ఆ కనుబొమ్మల అందం ముందు

పవళపు అధరాల మీద మెరిసే ఆముద్దు చిరునవ్వు వేణుగానాలోలుడైన
గోపికల వలె మోహింపచేస్తుంటే, ఆ
రూప సౌందర్యమును మరువకనే, విరోధి సంహారియైన పావచ్చైయోచ్
గా మకర కుండలములతో తిరుకర్ణములను దర్శింపచేసి

పరువంలో ఉన్న తనను నీలాకాశంలో దోబూచులాడుతున్న
అష్టమి చంద్రుని వలె, తన ఫాల

సౌందర్యాన్ని, భుజ సౌందర్యాన్ని చూపించి.. మనసును
బాధిస్తుంటే, అందానికే ఆభరణమైన ఆ

వదనం జ్యోతిర్మండలం లా వెలుగుతూ, హృదయ చౌర్యం చేసిన
ఆ నవనీతుని పరిమళ తులసీలంకృత కేశాలు యమపాశాల్లా
చుట్టేస్తుంటే
ఆహార్యమును, మర్యాదను మరచి పరమాత్మ రాకకై ఎదురుచూస్తున్న
తనను కిరీట కాంతి వెంబడించి వేధిస్తుంటే, ఎక్కడా నిలవనీయని
ఆ...
మురారి సౌందర్యానికే వశురాలైన నాయిక వర్ణించిన ఆ
దివ్య మంగళరూప సౌందర్యమును సేవించిన.. నిత్యసూరులతో
పరమాత్మ నిత్యానుభవాన్ని పొందగలరు
మందారధర నీదు సౌందర్యము పొందుగ వర్ణింప నా సాధ్యమా
అడియేన్
-చైతన్య రామానుజదాసి


శ్రీ సాంప్రదాయాన్ని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింప చేస్తూ
|
సూ క్తంలో మోక్షాన్ని గూర్చి తెలియచేస్తూ, భగవంతునిపై అనుర
|
క్తి ని భాగవతులలో పెంపొందిస్తూ
||

సు డిగుండమనే సంసారంలో కొట్టుమిట్టాడుతున్న జీవాత్మలను
|
దా ర్మిక మార్గంలో నడిపించి, ప్రపన్నుల హృదయాలలో హరినామము
|
ఝ ల్లి ఝల్లిన కురిపిస్తున్న, మన విశద వాక్ విశారద పద్మజాగారికి, ప
|
రి పరి విధముల దండవత్ ప్రణామాలతో
|

అడియేన్ చైతన్య రామానుజ దాసి

9:26 84%







**ప్ర**తిభను తన చిరునామాగా మార్చుకొని

ప్ర **బం**ధ సారాలను అద్భుతంగా వర్ణిస్తూ

**ధ**నం మూలం ఇదం జగత్ అని పరిగెడుతున్న ఈ యాంత్రిక జీవనంలో నిత్య

**కా**లక్షేపాలతో స్వామి వైభవాలను

వేదా**ల** సారమైన రహస్య గ్రంథములను సైతం ఎంతో వివరంగా కళ్ళకు కట్టినట్లు చెబుతూ అందరి

**క్షే**మాన్ని కోరుతూ ప్రతి ఒక్కరికి మంగళాశాసనములు ఇస్తూ

గురు**ప**రంపరల ప్రాముఖ్యత ,ఆళ్వార్ ఆచార్యుల వైభవాలతో పాటు భాగవత కైంకర్యము భగవంతుని సేవయని

**శ్రీ** సంప్రదాయాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరింప చేయడానికి కృషి చేస్తూ తన

**వా**క్ ప టిమతోఅందరి మనసులు గెలిచిన ఈ పద్మ కిశోరం మన య తి రాజనాథ వల్లి గోష్ఠికి దొరికిన అద్భుతమైన

మరకత

మ **ణి** అయిన మన పద్మజ రామానుజ దాసి మన ప్రియాతి ప్రియమైన ప్రబంధ కాలక్షేప శ్రీవాణి

అనేకానేక దాసోహాలతో

అడియేన్ చైతన్య రామానుజ దాసి

1/1

న వివిధ భక్తి కలిగి ఉండి, పాల

వలె తెల్లగా, స్వచ్ఛంగా గల

నీ హృదయమునకు నామస్మరణ అనే పెరుగును తోడు కలుపగా

త నేనే విశ్వసించిన వారి విషయవాసనలను దూరం చేసి, ప్రేమ అను
కవ్వము తో చిలకగా, నవనీతమైన పరిపూర్ణ ప్రపన్నుల హృదయాలను

చో రుని వలె దోచుకుని, శిష్ట

రక్షణ, దుష్టశిక్షణ చేసే మన చిలిపి కృష్ణయ్య అందరి మనస్సులలో
నిండిన "నవనీత చోరుడు"

అడియేన్ చైతన్య రామానుజదాసి

శ్రీరామ

___/___/___

శ్రీ సంప్రదాయాన్ని గౌరవిస్తూ

మ దినిండా కళ్యాణ గుణ నింపుకుని

తే నెలూరే శ్రీ తిరుమజాంకు ధరించిన శ్రీ పరమపద నాధుని
చేరాలంటే

రా మానుజుల వారి దివ్యాజ్ఞ వర్ధతామ్, అభివర్ధతామ్ అన్న

మా టను మననం చేసుకుంటూ, ఆళ్వార్లు సేవించిన ప్రబంధాల

ను నిత్యము కాలక్షేపం చేస్తూ, శ్రీ పరమాత్మ నిర్హేతుక

జా యమాన కటాక్షము లో మన

య తిరాజైన ఉడయవర్ల ఆశీస్సులతో ముముక్షువు చేయవలసి
నిత్య స్మరణ "న"

నమః సర్వం శ్రీకృష్ణ దివ్య-చరణారవిందార్పణమస్తు
శ్రీమతే రామానుజాయ నమః

అనేకానేక దాసోహాలతో
అడియేన్ చైతన్య రామానుజ దాసి

శ్రీరామ

విజయసాధనలో ముందుకు నడుస్తున్న ప్రకాశరావుగారు
విజయలక్ష్మిగారిని చేపట్టి
విజయవాడలో సుస్థిర నివాసము ఏర్పాటుచేసుకొని, ఎన్నో
ఒడిదుడుకులను తట్టుకొని, వ్యాపారంలో అనేక
విజయాలను సొంతం చేసుకొని, ఆణిముత్యాల్లాంటి ముగ్గురు
సంతానములో
విజయ శిఖరాలను చేరిన పద్మజ గారిని మాకు అందించి,
వారి దాంపత్య జీవన
విజయ క్షేత్రంలోని ప్రతి అడుగులో నూ వారికి తోడునీడ
గా ఉంటున్న
విజయలక్ష్మి గారితో సప్తపది లోని ప్రతి అర్థాన్ని సార్థకత
చేసుకున్న మీ కీర్తికి
విజయోస్తు, దిగ్విజయోస్తు. పెరుమాళ్ళ అనుగ్రహంతో
విజయ ప్రకాశరావుగార్ల కీర్తి నిండు నూరేళ్ళు ఆయుః ఆరోగ్య
ఐశ్వర్యాలలో వర్ధిల్లాలని కోరుకుంటూ [illegible]

ఓజివెట్ చైతన్యరామానుజ దాసి

ఆ చరించి చూపిస్తూ, మార్గదర్శులై

చా తక పక్షి వలె, ఆస్వామి దయకై ఎదురుచూస్తూ, ఆచార్య కైంక

ర్య ము చేసుకుంటున్న శిష్యులను

దే వదేవుని దగ్గరకు చేర్చటానికి

వో పవాధ వలె కృషి చేస్తూ

భ వబంధాల నుండి విముక్తి కలిగించి, ఆస్వామి [illegible]
గుణగణాలను మనస్సునిండా నింపిన ఆచార్యులకు


వ ందనము, అభివందనము ఆచార్య దేవో భవ

మాకు ఇంతటి అదృష్టాన్ని ప్రసాదించిన ఆచార్యులకు,
మా పద్మజా గారికి అనేకానేక ధన్యవాదాలతో

అడియేన్ చైతన్య రామానుజ దాసి




॥ శ్రీమతే రామానుజాయ నమః ॥





యతిరాజస్య నామాంచత్,
నాథవల్లి సుగోష్ఠివై।
తత్వజ్ఞాన ప్రదీపేన దీప్యతాం
నిత్యసూరిభిః ॥

ప ద్మాక్షిని కలిగిన పద్మనాభుని శ్రీపాద
ప ద్మ ముల కైంకర్య విశిష్టతను, తిరుమంత్ర సారములను
రామాను జా ర్య దివ్యాజ్ఞా వర్ధతామ్ అభివర్ధతామ్ అని శ్రీ వైష్ణవ సంప్రదాయాన్ని
విస్తరింప చేస్తూ, అర్చిరాది మార్గం ద్వారా
సులభం గా పరమపదం చేరు మార్గాలను, రహస్య గ్రంథాల కాలక్షేపాలను,
తిరుప్పావై ప్రవచనాలను
ప రి పరి విధములైన సాధనములతో ప్రచారం చేస్తూ
కి ఆ సంప్రదాయానికి వన్నె తెస్తూ, ఇంతింతై వటుడింతై అన్నట్టు,
మొక్కవోని దీక్షతో యువతను సైతం
ప్ర భావితం చేస్తూ, దివ్యదేశ యాత్రలలో దివ్య దేశ పెరుమాళ్ళ యొక్క
స్థల పురాణములను విశిష్టతను పామరులకు కూడా
అర్థమయ్యే విధంగా తెలియజేస్తూ
శర ణా గతి ప్రాముఖ్యతను తెల్పి ఆళ్వార్లు పొలిగ పొలిగ లో శ్రీవైష్ణవ
సమూహాలను చూసి ఆనందించిన విధంగా
మ నందరినీ పూలదండ వలె ఒక్క చోట చేర్చి ఎంతో పట్టుదలతో
ఒడిదుడుకులను తట్టుకొని చెదరని చిరునవ్వుతో
ము ందుకు సాగిస్తున్న యతిరాజనాథవల్లి గోష్ఠి అలివేణికి
స్వరూపాను రూపమైన మంగళాశాసనాలు
ప లు బిరుదాంకితులు, నిగర్వి, ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఈపద్మ కిషోరం
పెరుమాళ్ళ కృపతో లభించడం భాగవతుల సుకృతం. తల ఎల్లాల్
కైమారులేనే పల్లాండు పల్లాండు పద్మజమ్మకు
అనేకానేక మంగళాశాసనాలతో యతిరాజనాథవల్లి గోష్ఠి

రామానుజ దాసులు
శ్రీమాన్ గొడవర్తి గోపాలకృష్ణమాచార్యులు,
శ్రీమాన్ గొడవర్తి అ.వేం.ల. నరశింహాచార్యులు.
విజయవాడ.

అహోబిలం క్షేత్రం....,
తేది. 25-2-2023.

తి రుమంత్ర అర్థ సారాన్ని సరళంగా తెల్పి, ఆ స్వామిపై ఉన్న

రు -చిని ఆళ్వార్ల తమ

వా -చా కైంకర్యం లో వారాయే, వారా-

య్ అని తమ వద్దకు రమ్మని, తమకు ఉన్నత భాగ్యం కల్పించమని,
పిరాట్టి అవస్థలను స్వైతం పొంది, ఆ పరమాత్మకు

మొ ర పెట్టుకొని, వాళ్లొ వా

ళ్లి యని ఆ జగత్ రక్షకునికి పల్లాండు పాడుతూ, తమ
మనో సంకల్పం తో,

ది వ్య దృష్టితో సేవించుకున్న స్వామికి మంగళాశాసనములు పాడి,

ది వ్యంగా, భవ్యంగా కొనియాడిన ఆ దేవ దేవుని కళ్యాణ గుణ
గణాలను, వేదములలో సమానమైన పాశురములను

ప్ర పన్నులైన మానవులు తమ హృదయములలో

బం ధించుకొని, నశ్వరమైన ఐహిక సుఖాలు,

ధ నము మీద మోహము వీడి, పరమ పదము చేరి

ము క్తిని పొందమని సామాన్యులకు ఆళ్వార్లు బోధించి, ప్రసాదించిన
దివ్య గ్రంథము **తిరువాయ్ మొళ్లి**

అనేకానేక దాసోహాలతో
అడియేన చైతన్య రామానుజ దాసి

శ్రీరామ
అస్మద్ గురుభ్యో నమః
శ్రీమతే రామానుజాయ నమః

పరమపదమునకు వెళ్ళేదారిని తూర్పునుండి

పశ్చిమానికి వెళ్ళే పయనంలో గుణానుభవంగా చూపించి

మాలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించుటానికి ప్రతి పనిలోనూ ఆ
భగవంతుని ఉనికిని తెలియచేస్తూ

నమః, నమః అన్న స్మరణను సతతమూ మదిలో నిల్పుతూ,
ఏ దిక్కులో ఉన్నా

పరమాత్మ తిరువడిగళ్ళే దిక్కు అని, ఆ స్వామి పాద

పద్మముల చేరికలో పొందే ఆనందమును ఎంతో వైభవంగా వర్ణిస్తూ

జనులందరినీ చైతన్యవంతులుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో
ముందుకు సాగుతున్న

అమ్మా! మీకు వందనము .. పాదాభివందనము

అడియేన్ దాసోస్మి
చైతన్య రామానుజ దాసి

శ్రీలక్ష్మి ని తన వక్ష స్థలమున

వేంచేపు చేసుకున్న

కలియుగ ప్రత్యక్ష దైవమైన, శ్రీ

వేంకటేశుని

శరణు కోరిన

చరా చర జగత్తు లోని ప్రతి జీవాత్మ

శ్రీరమణి నాథుని

చరణౌయే ప్రాప్యమని, ఒక్కసారి

శరణాగతి చేసినా

రజో, సత్వ, తమో:

గుణం లతో నిండిన ఈ లీలా విభూతి లో

ప్రపన్నులు చేసే తెలిసీ తెలియని పాపములను

పత్తుమ్ పత్తాక అని లెక్కించే స్వామికి ఒన్రు

పత్తాక అని స్వామిస్వతంత్రమును

నియంత్రించి దయ ను పెంచే తాయర్లు తన

పురుష కారం తో

ప్రపద్యే యని ఆ శ్రీయః పతిని ఆశ్రయించి న వారికి

మోక్ష ము సులభ తరం

శ్రీ వెంకటేశ చరణౌ శరణం ప్రపద్యే

అడియేన్ చైతన్య రామానుజదాసి

శ్రీరామ
అస్మద్ గురుభ్యోనమః
పద్మజ గారికి కానుకం

Tune: రావోయి చందమామ

అడియేన్ చైతన్యరామానుజదాసి

రండోయి భాగవతులారా
ఈ దివ్యదేశములు కనుమా...
రండోయి భాగవతులారా
శ్రీకృష్ణగాథలు వినుమా...
రండోయి భాగవతులు

|| ఆళ్వార్లు చేసిన గానం
నీ మహిమలనెన్నో తెలిపే
దివ్యదేశ పెరుమాళ్ళకు
పల్లాండుపల్లాండు పలికే || రండోయి ||

|| శ్రీరంగనాథుని కనినా
మా కళ్ళకు కనువిందాయే
తిరుకోష్టియూరులో ఆచార్యకృపతో
తిరుమంత్రంబునే పొందే || రండోయి ||

|| వరదరాజుని కొలిచినా
వరాల జల్లులు కురిసే
శ్రీనివాసుని తలచినా
సిరి మీ ఇంట విరిసే || రండోయి ||

|| నవతిరుపతుల దర్శనం
గ్రహదోషములను బాపే
తిరుమోగూరు స్వామి
పరమపద దారిని చూపే || రండోయి ||

|| సతమతమయి నా మనసే
నీకు శరణాగతినే చేసే
ముక్తిని ఇచ్చి మమ్ము
దరి చేర్చు నావవు నీవే || రండోయి ||

|| శరణాగతులను దయతో
నీ ఒడి చేర్చవయ్యో తండ్రీ
నిత్యసూరుల గోష్ఠిని
నీ కృపతో పొందెదమయ్యా
రండోయి భాగవతులారా
ఈ దివ్యదేశములు కనుమా...
రండోయి భాగవతులారా... రండోయి భాగవతులారా... రండోయి

శ్రీరామ

___/___/___

కో టి జన్మలెత్తినా, కోరి నరకాగ్ని చేసిన అకృత్యముల పాపాలను
అమ్మ వాత్సల్యము చే, స్వామి తన నిర్హేతుక కృప లో

దం డన లేకుండా చేస్తున్న, ఆ స్వామి పై జీవాత్మలు ధృ

ఢ మైన నిశ్చల భక్తి, విశ్వాసాల లో ఒకటే సారం

రా మా అని పిలిచినా, గజేంద్రునికి మోక్షం ఇచ్చినట్లు

మా యలో కొట్టుమిట్టాడుతున్న జీవాత్మలను పరమాత్మకు
చేర్చే ఏకైక మోక్ష మార్గం... తారక మంత్రమైన రామ నామం
జయ శ్రీరామ, జయ సీతారామ, జయ కోదండరామా

వేదాంత తెలియని ఈ దాసురాలిని ఇంతటి మంచి మార్గం లో
నడిపిస్తున్న మా పద్మజ గారికి ' తలవెల్లాలె దైవమారు లేనే "
పల్లాండు పల్లాండు అమ్మ మీకు, రఘురాజనాథవల్లి గోష్టిక

అనేకానేక దాసోహాలతో
అడియేన్ చైతన్య రామానుజదాసి

CS Scanned with CamScanner

శ్రీరామ

అ క్షర మాలలో స్వామిశ్రీ చరణాలను

ఆ శ్రయించే పద్ధతిని

ఇ ంత సులభంగా

ఈ లోకంలోని ఆశ్రితులకు తెలియచేస్తూ, తల్లి తన బిడ్డలను

ఉ గ్గుపాలు పట్టి పెంచినట్టు

ఊ ర్ధ్వపుండ్ర ధారణ నుండి ఊర్ధ్వలోక పయనం వరకు, పాశుర విజ్ఞాపన నుండి పాశుర అర్థం వరకు, సేవించటం వల్ల కలిగే ఫలితాలను

ఋ షులలో

ౠ ఢిగా వివరిస్తూ

ఎ టువంటి సందేహం వచ్చినా, వారు

ఏ పరిస్థితులలో ఉన్న సహనంతో సమాధానాలు ఇస్తూ, అందరినీ

ఐ కమత్యంగా ఉంచి, యతిరాజ నాథవల్లి గోష్ఠిని

ఒ క జట్టుగా చేసి, ఎంతో

ఓ ర్పుగా ముందుకు నడుస్తూ, వారి

ఔ న్నత్యము, చాతుర్యం, పట్టుదల, క్రమశిక్షణ, వినయంతో

అం దరి మనసులు గెలిచే, అందరితో

అః హా! అద్భుతం అని అనిపించుకుంటున్న మా పద్మజగారికి పల్లాండు పల్లాండు

అడియేనే చైతన్యరామానుజదాసి

# ధన్యవాదాలు



ఛైతన్య రామానుజ దాసి గుంటూరు